



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 03 అక్టోబర్ 2023







## ఐసీయూలో ఉన్న వైసీపీని చూస్తే జాలేస్తోంది

* వైసీపీవాళ్ళు ఎన్ని కుట్రలు చేసినా వచ్చేది జనసేన– తెలుగుదేశం ప్రభుత్వమే
* పొత్తు ధర్మం పాటించి పరస్పరం సహకరించుకుందాం
* రాష్ట్రాన్ని అంధకారం నుంచి కచ్చితంగా బయటకు తీసుకొస్తాం
* అభివృద్ధి జరగాలంటే కులాలను దాటి ఆలోచించాలి
* ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయింది
* దుర్మార్గ స్వభావం కలిగిన వ్యక్తి జగన్... అధికారం కోసం ఎంతకైనా తెగిస్తాడు
* మచిలీపట్నం నాయకులు, కార్యకర్తల సమావేశంలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: ‘2024లో ఆంధ్రప్రదేశ్ కు బంగారు భవిష్యత్తు ఉండాలనే బలమైన సంకల్పంతోనే పొత్తు నిర్ణయం తీసుకున్నాం. రాజ్యాధికారం అనే రక్తం మరిగిన వైసీపీ నాయకుడిని ఇంటికి పంపిచడమే ముందున్న లక్ష్యం. అధికారాన్ని వదులుకోవడానికి ఇష్టపడని వైసీపీ ఎన్నికల ముందు మరిన్ని ఇబ్బందులకు గురి చేస్తుంది. ఇప్పటికే రాష్ట్రంలో 26 లక్షల పైచిలుకు దొంగ ఓట్లు బయటపడ్డాయి. వైసీపీ ఎన్ని కుయుక్తులు పన్నినా కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో మనం గెలుస్తున్నాం. గెలుపు నిష్పత్తిని బట్టి పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవుతాడా? లేదా? అనేది ఎన్నికల ఫలితాల తరువాత నిర్ణయిద్దామ’ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. సోమవారం మచిలీపట్నంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... “వైసీపీ నాయకుడు డ్రాకులా మాదిరిగా అధికారానికి అలవాటుపడ్డాడు. దానిని వదులుకోవడానికి సిద్ధంగా లేదు. జగన్ ను టీనేజ్ నుంచి గమనిస్తున్నాను. కడప జిల్లాలో ఒక పోలీస్ అధికారిని లాకప్ లో వేసి దాడి చేసిన నైజం అతనిది. జగన్ స్వభావం కూడా అత్యంత దూకుడు, దుర్మార్గంగా ఉంటుందని చాలా మంది సన్నిహితులు చెప్పేవారు. తెలంగాణలో జగన్ బ్యాచ్ చేసిన దోపిడీ అంతాఇంతా కాదు. వారి దోపిడీని భరించలేక తెలంగాణ యువత తిరుగుబాటు చేసింది. ఇలాంటి వ్యక్తి ఆంధ్రప్రదేశ్ కు హానికరం అని భావించే మొదటి నుంచి వైసీపీ ఆంధ్రప్రదేశ్ కు హానికరమని చెబుతున్నాను. ఇప్పుడు ఆంధ్ర ప్రజలు ప్రత్యక్షంగా అతను పెడుతున్న బాధలు అనుభవిస్తున్నారు.




### * ప్రజలు కోరుకున్న పొత్తు ఇది

జనసేన పార్టీ వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా వెళ్తే బలమైన సీట్లు సాధించేది. అయితే అధికారం సాధించేందుకు మన బలం సరిపోతుందా? లేదా? అన్న ప్రశ్నకు సమాధానం లేదు. ప్రజలు సైతం జనసేన పార్టీని నమ్ముతున్నప్పటికీ అధికారం సాధించే దిశగా పార్టీ ప్రయాణం చేస్తుందా? లేదా? అనే సందేహంలో ఉన్నారు. తెలుగుదేశం పార్టీతో పొత్తు ద్వారా కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో అధికారం సాధిస్తామనే నమ్మకం ప్రజల్లోనూ కలిగింది. జగన్ లాంటి వ్యక్తిని ధీటుగా ఎదుర్కోవాలంటే రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలి అంటే కచ్చితంగా కలిసి పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. దీనిని ప్రజలు కూడా ముక్త కంఠంతో ఆమోదిస్తున్నారు. జనసేన తెలుగుదేశం పార్టీల పొత్తు ప్రజలు నిర్ణయించిన పొత్తు. వారు కోరుకున్న పొత్తు. రాజకీయాల్లో ప్రజల కోసం మాత్రమే పని చేయాలి. వారి ఉన్నతి కోసమే ఆలోచించాలి. వ్యక్తిగత లెక్కలు ఏమీ ఉండవు. జనసేన పార్టీ రోడ్ల మీద పోరాటం చేసే పార్టీగానే ఉండిపోకూడదు. రాజ్యాధికారం దిశగా ప్రయాణం చేయడం అవసరం. మన దగ్గర సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన వారికి పరిష్కారం చూపించే విధంగా మనం తయారవ్వాలి.

### * సహకారం, సంఘర్షణ రెండూ కీలకమే

రాజకీయాల్లో అవసరం మేరకు కలుస్తాం. నేను తెలుగుదేశం పార్టీతో గతంలో విభేదించిన మాట వాస్తవం. రాజధానికి 33 వేల ఎకరాలు ఒకేసారి సేకరించడం మీద విభేదించాను. హైదరాబాద్ నగరం మాదిరి అంచలంచెలుగా ఎదగాలని భావించాను. క్రమక్రమంగా రాజధాని ఉన్నత దశకు వెళ్తుందని నమ్మాను. ఆ విషయంలో తెలుగుదేశం పార్టీ విధానం విషయంలో విభేదించాను. అయితే ప్రస్తుతం అంధకారంలోకి వెళ్లిపోతున్న ఆంధ్రప్రదేశ్ ను రక్షించుకోవడం కోసం పరస్పర సహకారం అవసరం. రాజకీయాల్లో వ్యూహాలే ఉంటాయి. ముఖ్యంగా సహకారం, సంఘర్షణ కీలకం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ భావి భవిష్యత్తు బాగుండాలి అంటే సహకారం అవసరం. 2024లో సహకరించుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. దీనివల్ల జనసేన ఎదుగుతుంది. తెలుగుదేశం స్థిరపడుతుంది. ఇంకా మాతో కలిసి పని చేయాలి అనుకునే వారిని కూడా కలుపుకొని వెళ్తాం.

### * ఆరు నెలల్లో ఇంటికి వెళ్తున్నారు జాగ్రత్తగా ఉండండి

వైసీపీ నేతలు మరో 6 నెలల్లో ఇంటికి వెళ్లబోతున్నారు. ఇష్టానుసారం ప్రవర్తించకండి. మా నాయకులను, కార్యకర్తలను కేసులు, దాడులు పేరుతో భయపెట్టకండి. భవిష్యత్తులో వైసీపీ నాయకులు జనసేన కార్యకర్తల దగ్గరకే వచ్చి కాస్త సహాయం చేయండి అని అడిగే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. అధికారులు, పోలీసులు కూడా దీనిని గుర్తుపెట్టుకోండి. మరో ఆరు నెలల్లో పోతున్నారు. పద్ధతిగా ఉండండి. ప్రస్తుతం వైసీపీ నాయకులు, కార్యకర్తల ఫ్రస్టేషన్ చూస్తుంటే పాపం అనిపిస్తుంది. ఐసీయూలో ఉన్న వైసీపీని చూస్తే జాలి వేస్తుంది. కొండ అంచుకు వెళ్లి దూకేసే వాడిని చూసి ఏం చేయగలం? ఓడిపోయే పార్టీలోని ఓడిపోయే నాయకులు ఇష్టానుసారం మాట్లాడుతున్నారు జన సైనికులు వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదు.

### * పరస్పరం గౌరవించుకుంటూ ముందుకు వెళ్దాం

రాజకీయాల్లో శత్రువులు, మిత్రులు అంటూ ఉండరు. ప్రస్తుత పొత్తు ధర్మం ప్రకారం జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ ముందుకు వెళ్లాలి. పాత విషయాలను మనసులో పెట్టుకొని మనలో మనం గొడవలుపడితే కచ్చితంగా మళ్లీ జగన్ అధికారంలోకి వస్తాడు. మన మధ్య లేనిపోని చిచ్చుపెట్టడానికి వైసీపీ సిద్ధంగా ఉంది. వారికి ఎట్టి పరిస్థితుల్లో అవకాశం ఇవ్వకూడదు. లోక కళ్యాణం కోసం గరళం కంఠంలో నింపుకున్న పరమశివుడిలా ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర శ్రేయస్సు కోసం పరస్పరం సహకరించుకుంటూ పనిచేయాలి. నేను కూడా సభ వేదికలపై జనసేన – తెలుగుదేశం అని సంబోధిస్తాను. తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా వాళ్ల వేదికలపై తెలుగుదేశం– జనసేన అని చెబుతారు. ఇరువురి గౌరవాలకు ఏ మాత్రం భంగం కలగకుండా పొత్తును ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. 40 ఏళ్ల చరిత్ర ఉన్న తెలుగుదేశం పార్టీని జనసేన కార్యకర్తలు తక్కువ అంచనా వేయకండి. వారి పార్టీ ప్రస్తుతం కష్టకాలం ఎదుర్కొంటుంది. ఈ సమయంలో మిత్రధర్మం పాటిద్దాం. అలాగే పోరాటాలకు వేదిక అయిన జనసేన పార్టీని సైతం తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు సముచితంగా గౌరవించాలని ఆకాంక్షిస్తున్నాను.

### * చతుర్భుజ నగరాలుగా తీర్చిదిద్దుతాం

ఒకప్పుడు అద్భుతమైన ప్రగతిని సాధించి ఎగుమతులు, దిగుమతులకు ప్రధాన కేంద్రమైన మచిలీపట్నం అద్భుతమైన నేల. దీంతో పాటు అవనిగడ్డ, పెడన, కైకలూరు పట్టణాలను అద్భుతంగా అభివృద్ధి చేసి చతుర్భుజ నగరాలుగా తీర్చిదిద్దే ప్రణాళికను చేపడతాం. ఇక్కడ నుంచి మత్స్య సంపదతో పాటు వ్యవసాయ ఉత్పత్తులను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు అవకాశం ఉంది. ఇక్కడ పరిస్థితులను అధ్యయనం చేసి ఈ పట్టణాల దశదిశ మార్చేలా ప్రణాళిక రచిస్తాం. జగన్ ఏ ఒక్కరి సంపదను వదిలేలా కనిపించడం లేదు. తాజాగా దస్తావేజులు మనకు ఇవ్వకుండా రిజిస్ట్రేషన్ వ్యవస్థ తీసుకొస్తానని చెబుతున్నారు. అంటే మన సొంత ఆస్తుల దస్తావేజులు కూడా మన దగ్గర ఉండే పరిస్థితి ఉండదు. ఫోటోస్టాట్ కాపీలు ఇస్తాడట. అవెందుకు నాలుక గీసుకోవడానికి. ఒక్క బటన్ నొక్కి వైసీపీ నాయకులే వాటిని కాజేస్తారు. మత్స్యకారుల పొట్టకొట్టేలా జీవో 217 తీసుకొస్తే జనసేన ధైర్యంగా మత్స్యకారుల తరఫున పోరాడింది. 2047కు బలమైన నాయకులు జనసేన నుంచి తయారు కావాలి. బందరు పోర్టు నిర్మాణం ఎన్నికల స్టంట్ గా తయారైంది. ఇప్పటికి మూడు సార్లు శంకుస్థాపన చేశారు. రెండేళ్లలో పోర్టు నిర్మాణం చేస్తామని చెబుతున్నారు. దీనిని బందరు ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. రూ.10 వేల కోట్లు కాదు రూ. 25 వేల కోట్లు ఖర్చు చేసినా పోర్టు నిర్మాణం పూర్తయ్యే పరిస్థితి లేదు.

### * సినిమాలు ఎందుకు చేస్తున్నాను అంటే..?

150 మంది క్రియాశీలక కార్యకర్తలతో మొదలైన జనసేన ప్రస్థానం నేడు 6 లక్షల 60 వేల క్రియాశీలక కార్యకర్తలుగా మారింది. మనందరినీ బలమైన భావజాలం కలిపింది. అంచలంచెలుగా మనం ఎదుగుతున్నాం. అదే పద్ధతిలోనే అధికారంలోకి వస్తాం. గత ఎన్నికల్లో సుమారు 7 శాతం ఓటింగ్ శాతం వస్తే ఇప్పుడు పార్టీ గ్రాఫ్ పెరిగినట్లు వైసీపీ నాయకులే చెబుతున్నారు. చాలా నియోజకవర్గాల్లో గెలిచే స్థాయికి పార్టీ ఓటింగ్ పెరిగింది. జగన్ నడిచాడు, ముద్దులు పెట్టాడు, మాయమాటలు చెప్పి నమ్మించాడు. దేవుడని నమ్మి అధికారం ఇస్తే ఇప్పుడు దెయ్యమై పీడుస్తున్నాడు. మనల్ని జనం నమ్మాలంటే వారి తరఫున మనం బలంగా నిలబడాలి. వారి సమస్యలు తీర్చేందుకు పోరాడాలి. ప్రతికూల పరిస్థితుల్లో ఒత్తిడి తట్టుకోవాలి. మన కోసం వీళ్లు నిలబడ్డారు అనే నమ్మకం ప్రజల్లో రావాలి. నేను పార్టీని ప్రజల కోసం పెట్టాను. ఎవరి దగ్గర చేయి చాచి దేహీ అని అనకుండా బలంగా ఆత్మగౌరవంతో పార్టీ నడపాలంటే కచ్చితంగా నేను సినిమాలు చేయాలి. పార్టీని వేరే వ్యక్తుల దగ్గర తీసుకున్న డబ్బుతో నడపడం నా ఆత్మగౌరవానికి నచ్చదు. నాది చాలా చిన్న జీవితం. నా ఇష్టాలు కూడా స్వల్పంగా ఉంటాయి. 2008లో రాష్ట్రంలో మూడో రాజకీయ ప్రత్యామ్నాయాన్ని మొగ్గలోనే తుంచేశారు. మనవారే మనకి వెన్నుపోటు పొడిచారు. ఆ సమయంలో ఎంతో అంతర్మథనం చెందాను. అప్పుడు నేను ఇచ్చిన మాటకు కట్టుబడే సమయం కోసం వేచి చూసి జనసేన పార్టీని సిద్ధాంత బలంతో స్థాపించాను. నాకు నైతిక బలం ఎక్కువ. అదే భావజాలాన్ని పార్టీ కార్యకర్తలకు తీసుకు వెళ్లాను. ఈ రోజు ప్రభుత్వం జనసేన మీద దాడులు చేయడానికి ఎందుకు ఆలోచిస్తుంది అంటే మనదీ పోరాట బలం. ఆ బలం నైతిక బలంతోనే వస్తుంది. గొప్ప ఆత్మబలం ఉన్న రాజకీయ శక్తి జనసేన పార్టీ.

కొనసాగింపు 2వ పేజీలో...

# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

మంగళవారం, 03 అక్టోబర్ 2023









* కులాలను దాటి రాజకీయం చేస్తేనే అభివృద్ధి సాధ్యం

అన్ని కులాలనీ గౌరవించే వ్యక్తి కాపు కులంలో ఉంటే కాపులు ఎందుకు హర్షించరు. కాపు కులంలో పుడితే కేవలం కాపుల కోసమే పని చేయాలంటే ఎలా? అభివృద్ధి జరగాలంటే కులాలను దాటి పని చేయాలి. చేతి వేళ్లు అన్ని కలిసి ఉన్నట్లే మనం కలిసి ఉండాలి. అన్ని కులాల ప్రజల శ్రేయస్సు కోసం నిస్వార్థంగా ఆలోచించినప్పుడే నాయకుడు అవుతాడు. అన్ని కులాల మద్దతు ఉన్నప్పుడే అధికారం దక్కుతుంది. నేను వ్యక్తిగత జీవితంలోనూ కులాల గురించి ఎప్పుడు ఆలోచించను. వాటి ఆధారంగా స్నేహాలు చేయను. వివిధ కులాల నుంచి తమ కొడుకులు, కూతుళ్లకు పెళ్లిళ్లు చేసిన వారు సైతం కులం గురించి మాట్లాడం చూస్తే నవ్వొస్తుంది. మనతో పాటు అందరూ అనుకోవాలి. బీఎస్పీ లాంటి యాంటీ బ్రాహ్మిణ్ సిద్ధాంతంతో వచ్చిన పార్టీ సైతం 20 ఏళ్ల తరువాత బ్రాహ్మణులను కలుపుకొనే రాజ్యాధికారం సాధించింది. కులాలను పూర్తిగా గౌరవిస్తాం. సమస్త కులాలకు న్యాయం జనసేన పార్టీతోనే జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కులాభిమానం అడ్డంకిగా మారకూడదు. మూడేళ్ల క్రితం రాజమండ్రిలో – కాపులు పెద్దన్న పాత్ర పోషించాలని నేను చెప్పాను. బలమైన సమూహం ఉన్న కాపులు మిగిలిన కులాలను కలుపుకొని ముందుకు వెళ్లాలి అని ఆలోచించి చెప్పిన మాట. ఒక్క కులం వల్ల అధికారం సాధ్యం కాదు. సామాజిక అంశంగానే కులాన్ని చూస్తాను. మనమంతా కులం, భాష నుంచి తప్పించుకోలేం. విశాలదృక్పథంతో జనసేన పార్టీ అందరినీ కలుపుకొని వెళ్లాలని ఆలోచిస్తుంది. దేశ సమగ్రతను దృష్టిలో పెట్టుకొని విశ్వదృష్టి ఉన్న పార్టీ జనసేన. నాకు బలంగా నమ్మకం ఉంది. ఏదో ఒక రోజు జనసేన పార్టీ భావజాలం దేశమంతా వ్యాప్తి చెందుతుంది అని ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను.

* ప్రజలు ఆశీర్వదించాలి

రాష్ట్ర విభజన సమయంలో ప్రజా ప్రతినిధుల వ్యవహార శైలి సరిగా లేకనే ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయింది. అప్పటి ప్రజాప్రతినిధులు చేసిన తప్పిదం ఇప్పటికీ శాపంగా ఉండిపోయింది. మూడు రాజధానులు అంటూ హడావుడి చేశారు. సామాన్యుడు ఎక్కడికి తిరగగలడు. రాష్ట్రం విడిపోయి దశాబ్దం అవుతున్నా ఏది రాజధానో నిర్ణయించుకోలేని పరిస్థితుల్లో ఉండిపోయాం. రాష్ట్ర దశదిశ మార్చడానికి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన – తెలుగుదేశం కూటమికి ప్రజలు తమ మద్దతును తెలియజేయాలి. కచ్చితంగా ఉజ్వల ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దేలా బాధ్యత తీసుకుంటాం" అన్నారు.

## మన ఎంపీలు ప్రజా సమస్యలు ప్రస్తావించరు

* కేసులు, కాంట్రాక్టుల మీదే మాట్లాడుతారు

* గోల్డ్ కవరింగ్ వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి

* గోల్డ్ కవరింగ్ అసోసియేషన్ సభ్యులతో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'వేల కోట్లు రుణాలు తీసుకుని ఎగ్గొట్టే వారిని వదిలేస్తారు.. కష్టపడి పని చేసే సమూహాలకు మాత్రం చేయగలిగింది కూడా చేయలేర'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అభిప్రాయపడ్డారు. మన ఎంపీల మీద కేసులు లేకపోతే ప్రజల సమస్యల మీద మాట్లాడుతారన్నారు. రాష్ట్ర సమస్యలని కేంద్రంలో పెద్దల దృష్టికి తీసుకువెళ్తే.. మీ ఎంపీలు ఢిల్లీ వెళ్లి కేసులు, కాంట్రాక్టుల గురించి మాత్రమే మాట్లాడుతారని వారు చెబుతారన్నారు. వారాహి విజయ యాత్రలో భాగంగా సోమవారం సాయంత్రం మచిలీపట్నం గోల్డ్ కవరింగ్ అసోసియేషన్ సభ్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని కలిశారు. వారి సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. 20 వేల కుటుంబాలకు ఈ వృత్తే జీవనాధారం అనీ, మౌలికవసతులు, పన్నుల చెల్లింపుల అంశాల్లో సమస్యలు తమను ఇబ్బంది పెడుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ.. చేనేతల వ్యవహారంలో కూడా జీఎస్టీ తాలూకు సమస్యలు ఉన్నాయన్నారు. సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, కృష్ణా జిల్లా అధ్యక్షులు శ్రీ బండ్రెడ్డి రామకృష్ణ, మచిలీపట్నం ఇంఛార్జ్ శ్రీ బండి రామకృష్ణ, గోల్డ్ కవరింగ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు శ్రీ చలమలశెట్టి నరసింహారావు, అధ్యక్షులు శ్రీ పి.వి. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ పవన్ కళ్యాణ్ తో టీడీపీ నేతల భేటీ

శతఘ్ని న్యూస్: మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన తెలుగుదేశం పార్టీ ఇంఛార్జులు, సీనియర్ నాయకులు సోమవారం సాయంత్రం జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారాహి విజయ యాత్రలో భాగంగా మచిలీపట్నంలో ఉన్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం తెలుగుదేశం నేతల బృందం శ్రీ పవన్ కళ్యాణ్ గారిని కలిసింది. స్థానిక పరిస్థితులను వివరించారు. టీడీపీ కృష్ణా జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీ శ్రీ కొనకళ్ల నారాయణ, మాజీ ఉప సభాపతి శ్రీ మండలి బుద్ధప్రసాద్, మాజీ మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర, టీడీపీ నేతలు శ్రీ బొడే ప్రసాద్, శ్రీ కమ్మలి విఠల్ రావు, శ్రీ బూరగడ్డ వేదవ్యాస్, శ్రీ కాగిత కృష్ణప్రసాద్, శ్రీ వర్ల కుమార్ రాజా, శ్రీ యార్లగడ్డ వెంకట్రావు, శ్రీ రావి వేంకటేశ్వర రావు, శ్రీ కొనకళ్ల జగన్నాథరావు తదితరులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని కలసిన వారిలో ఉన్నారు. ఈ సమావేశంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారితో పాటు పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు శ్రీ బండ్రెడ్డి రామకృష్ణ పాల్గొన్నారు.



## ఉమ్మడి నెల్లూరు జిల్లా పార్టీ శ్రేణులతో శ్రీ నాగబాబు సమావేశాలు



* ఈ నెల 7, 8 తేదీల్లో నియోజకవర్గాలవారీగా భేటీలు

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కొణిదెల నాగబాబు గారు ఈ నెల 7, 8 తేదీల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తారు. ఈ సమావేశాల నిమిత్తం 7వ తేదీ ఉదయం 9 గంటలకు నెల్లూరు చేరుకుంటారు. నెల్లూరు నగరంలో జిల్లాకు చెందిన అన్ని నియోజక వర్గాల నాయకులు, కార్యకర్తలతో సమావేశం అవుతారు. ఈ సమావేశాల్లో భవిష్యత్తు కార్యచరణపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారు. 7వ తేదీన సర్వేపల్లి, కోవూరు, గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట, కావలి నియోజకవర్గాల నాయకులతో విడతల వారీగా సమావేశం అవుతారు. 8వ తేదీన నెల్లూరు రూరల్, సిటీ నియోజకవర్గాలతోపాటు ఆత్మకూరు, ఉదయగిరి నియోజక వర్గాల వరుస సమావేశాలు నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు నిర్వహించే మీడియా సమావేశంలో శ్రీ నాగబాబు గారు పాల్గొంటారు. పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి, కాన్ ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ హెడ్ శ్రీ వేములపాటి అజయ్ కుమార్, జనసేన ఆస్ట్రేలియా కో ఆర్డినేటర్ శ్రీ కలికొండ శశిధర్ తదితరులు ఈ సమావేశాల్లో పాల్గొంటారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 03 అక్టోబర్ 2023





## రాష్ట్ర భవిష్యత్తు కోసమే పొత్తు నిర్ణయం




* శాసనసభలో మనం ఉంటే రాష్ట్రానికి ఈ దుస్థితి వచ్చేది కాదు
* పాలకులు కనీస సంస్కారం మరచి రాజకీయాలు చేస్తున్నారు
* సమస్య మీద నిజాయతీగా మాట్లాడే శక్తి... శ్రీ పవన్ కళ్యాణ్
* ప్రజల కోసం చేసే అంతిమ పోరాటానికి అంతా అండగా నిలబడండి
* మచిలీపట్నం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశంలో శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: శాసన సభలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఉండి ఉంటే రాష్ట్రానికి ఇంత దుస్థితి వచ్చి ఉండేది కాదని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. పాలకులు కనీస సంస్కారం లేకుండా దారుణంగా రాజకీయాలు చేస్తున్నారు.. ప్రతి ఒక్కరు ఇలాంటి పరిస్థితుల్ని ఖండించాలన్నారు. మన భవిష్యత్తు కోసం.. రాష్ట్రం కోసం శ్రీ పవన్ కళ్యాణ్ గారు రెండేళ్ల క్రితమే వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం అడుగులు వేసినట్టు తెలిపారు. ఆయన దూరదృష్టిని అప్పట్లో ఎవరూ గ్రహించలేకపోయారన్నారు. ప్రస్తుతం పార్టీ పరంగా తెలుగుదేశం పార్టీతో పొత్తుకు వెళ్లినట్టు తెలిపారు. మన రాష్ట్రం కోసం.. మన భవిష్యత్తు కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. సోమవారం సాయంత్రం మచిలీపట్నంలో మచిలీపట్నం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "ఎంతో చరిత్ర కలిగిన మచిలీపట్నంలో పార్టీ పక్షాన గాంధీ జయంతి నిర్వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. బ్రిటీష్ కాలం నుంచి జిల్లా కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షతో ప్రతి పౌరుడు కృషి చేశారు. అలాంటిది నేడు వర్షం కురిస్తే రాష్ట్రం నుంచి మొదటి ఫోటో మచిలీపట్నం నుంచే వస్తుంది. రహదారులు ఇప్పటికీ చెరువుల్ని తలపిస్తాయి.

* కార్పొరేషన్... పోర్టు అన్నారు... బందరులో అభివృద్ధి ఏదీ?

ప్రజలు ఇబ్బందులు పడుతుంటే గీతలు గీసుకుంటూ.. నిధులు వచ్చాయి. కార్పోరేషన్ వచ్చింది. పోర్టు వచ్చిందని చెబుతున్నారు. బందరులో మార్పు ఎక్కడ వచ్చింది. పోర్టు వస్తే నాలుగు రాష్ట్రాలకు ఉపయోగపడుతుంది. కానీ వనరులు ఉన్నా మనం ఉపయోగించుకోలేకపోతున్నాం. కార్పొరేషన్, పోర్టు అన్నారు.. అభివృద్ధి మాత్రం ఎక్కడ ఉంది? స్వతంత్రం వచ్చి ఇన్నేళ్లయినా నేటికీ కొన్ని గ్రామాల్లో రక్షిత మంచినీటి కోసం ప్రజలు ఇంకా కొట్లాడుతున్న పరిస్థితి. గెలిచిన ఎమ్మెల్యేలు ఎందుకు సేవ చేయలేకపోతున్నారో ఆలోచించండి. మచిలీపట్నంలో ప్రారంభం అయిన ఆంధ్రా బ్యాంకు విలీనం చేసేస్తుంటే ప్రశ్నించే వారు లేరు. 22 మంది ఎంపీలు, 151 మంది ఎమ్మెల్యు ఉన్నా మాట్లాడలేదు. అటువంటి వ్యక్తుల్ని మనం ఎన్నుకున్నాం. విభజన సమయంలోనూ అంతా నిస్సహాయంగా ఉండాల్సి రావడం శ్రీ పవన్ కళ్యాణ్ గారిని బాధించింది. మనం రాష్ట్రం కోసం ఎవరూ నిలబడలేదు అన్న ఆలోచన పార్టీ పెట్టేలా చేసింది. రాజకీయ పార్టీగా మనం కష్టపడి ఎదుగుతున్నాం. శ్రీ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం ద్వారా మంచి మార్పు తీసుకువచ్చేలా ముందుకు ముందుకు వెళ్దాం. ఎలాంటి సమస్య మీద అయినా నిజాయితీగా మాట్లాడే శక్తి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఉంది. మాటిచ్చినప్పుడు బలంగా నిలబడతారు. మీరంతా నాయకులుగా ఎదగాలి. మచిలీపట్నం వేదికగా ఐదు రోజుల్లోనే ఆవిర్భావ సభ పెట్టి అద్భుతంగా చేసుకున్నాం.

* నిజాయతీగా పోరాడితే ప్రజలు ఆదరిస్తారు

రాజకీయాల్లో నిలకడగా నిలబడినప్పుడు మాత్రమే ప్రజలకు మేలు చేయగలం. నివర్ తుపాను వచ్చినప్పుడు అవనిగడ్డ వరకు వచ్చి శ్రీ పవన్ కళ్యాణ్ గారు రైతుల్ని పరామర్శించారు. ప్రభుత్వానికి నెల రోజుల గడువిచ్చి రూ. 25 వేల చొప్పున ఇచ్చి ఆదుకోమన్నాం. దీక్షలు చేశాం. కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చాం. ఇలా ఒక అంశం మీద నిజాయతీగా పోరాటం చేస్తే ప్రజలు ఆదరిస్తారు. సమస్యపై నిజాయతీగా మాట్లాడే శక్తి.. మన పవన్ కళ్యాణ్ గారు. ఆయన స్ఫూర్తితో సోషల్ మీడియా వేదికగా కూడా పోరాటం చేయండి. స్వార్థం లేకుండా పని చేసి అధ్యక్షుల వారి ఆలోచనల్ని ప్రజల్లోకి తీసుకువెళ్లండి. ఒక్క ఎన్నికల కోసం ఎవరూ ఆలోచించవద్దు. ప్రతి ప్రాంతంలో ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకుని అభివృద్ధి చేసి చూపుదాం. మన ప్రస్థానం ఇంకా ముందుకు వెళ్లాలి. మీరు నిలబడండి. అవనిగడ్డలో ఇంఛార్జ్ లేకున్నా అద్భుతంగా నిలబడి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

* జనసేన బలం ఆపితే ఆగేది కాదు

మూడు కిలోమీటర్ల దూరంలో సభకు ఎవరూ రాకుండా ఆపేశారు. జనసేన బలం.. మీరు ఆపితే ఆగేది కాదు. ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతం కోసం సమష్టిగా నిలబడండి. సోషల్ మీడియాని పార్టీ కోసం ఉపయోగించండి. ప్రభత్వం సోషల్ మీడియాలో పోస్టులకి కావాలని కేసులు పెడుతోంది. ఫార్వాడ్ పోస్టులకు పోలీసులు చిత్ర హింసలు పెడుతున్నారు. రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితులు ఉన్నాయి. ఎన్నికలు దగ్గరపడుతున్నాయి అంతా జాగ్రత్తగా ఉండండి. జనసేనతో ఏ రాజకీయ పార్టీ పోటీ పడలేదు. మనం ఎన్నికల్లో గెలవాలి. మన రాష్ట్రాన్ని మనం కాపాడుకోవాలి. పార్టీని బలోపేతం చేసుకోవాలి. పొత్తుల విషయంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టంగా చెప్పారు. టీడీపీ చేసే కార్యక్రమాలకు సహకరించండి. మన కార్యక్రమాలకు వారిని ఆహ్వానించండి. ప్రజల కోసం అంతిమ పోరాటంలో నిలబడండి. జనసేనకు ఎందుకు ఓటు వేయాలనే అంశాన్ని ప్రజలకు వివరించండి" అన్నారు. ఈ సమావేశంలో పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షుడు శ్రీ బండ్రెడ్డి రామకృష్ణ, మచిలీపట్నం నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీ బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి, సహనాలతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చనే మహాత్ముడి స్ఫూర్తిని భావితరాలకు అందిద్దాం



★ వైసీపీ నాయకుల దోపిడీని నిలువరించాలి
★ సమష్టిగా పోరాడితేనే మార్పు తీసుకురాగలం
★ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని వైసీపీ చంపేసింది
★ మచిలీపట్నంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు
★ మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు అంజలి ఘటించిన శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'అహింస, శాంతి, సహనాలను పాటిస్తూ ఎన్ని కష్టాలెదురైనా ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు అనే మహాత్ముడి స్ఫూర్తి చాలా గొప్పది. ఆయన దివంగతులై ఇన్ని దశాబ్దాలు అయినా దేశం యావత్తు ఆ మహనీయుడికి అంజలి ఘటిస్తోంది అంటే దేశానికి ఆయన చేసిన నిస్వార్థ సేవే కారణమ'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడానికి జనసేన పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. 154వ గాంధీ జయంతి వేడుకలు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వారాహి విజయయాత్రలో భాగంగా మచిలీపట్నం పర్యటనలో ఉన్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు సోమవారం పరాసుపేటలోని సువర్ణ కళ్యాణ మండపంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "స్వాతంత్ర్య ఉద్యమంలో మచిలీపట్నంకు చాలా పత్యేకమైన స్థానం ఉంది. ఎన్నో ఉద్యమాలు ఈ గడ్డ మీద పురుడు పోసుకున్నాయి. జాతీయ పతాక రూపకర్త శ్రీ పింగళి వెంకయ్య గారు ఇక్కడే జన్మించారు. ఇలాంటి నేల మీద గాంధీ జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది.

★ ఆంధ్ర జాతీయ కళాశాల అభివృద్ధి మన బాధ్యత

ఆంధ్ర జాతీయ కళాశాల చాలా ప్రత్యేక పరిస్థితుల్లో ఏర్పాటు చేశారు. స్వరాజ్యం కోసం దేశవ్యాప్తంగా నినాదాలు జోరందుకుంటున్న సమయంలో మనందరిలో ప్రేరణ నింపడానికి ఈ కళాశాలను నిర్మించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా మహాత్ముడు ఈ కళాశాలను సందర్శించారు. సర్వేపల్లి రాధాకృష్ణ, పింగళి వెంకయ్య, అడవి బాపిరాజు, కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ, నోరి దత్తాత్రేయుడు వంటి ఎంతోమంది మేధావులను సమాజానికి అందించిన గొప్ప చరిత్ర ఈ కళాశాలకు ఉంది. అలాంటి గొప్ప చరిత్ర కలిగిన కళాశాల శిథిలావస్థకు చేరుకోవడం బాధాకరం. పాలకులు గాంధీ జయంతిని మొక్కుబడిగా కాకుండా శిథిలావస్థకు చేరుకున్న కళాశాల అభివృద్ధికి కృషి చేయాలి. మహాత్ముడు నడయాడిన ఆంధ్ర కళాశాలను అతి త్వరలోనే సందర్శిస్తాను.

★ అన్ని ధర్మాలను కలిపేది సనాతన ధర్మమే

భారతదేశం పాటిస్తున్న సనాతన ధర్మం చాలా గొప్పది. అన్ని మతాలు, అన్ని ధర్మాలను గుండెల్లో పెట్టుకుంటుంది ఈ నేల. దానికి నిదర్శనమే 'రఘుపతి రాఘవ రాజారాం' అనే శ్రీరాముని పాటను గాంధీ గారు 'ఈశ్వర్ అల్లా తేరోనాం.. సబ్‌కో సన్మతి దే భగవా న్" అని రెండో లైన్ చేర్చి పాడినపుడు దేశం మొత్తం అంగీకరించింది. ఏ దేశం కూడా వారి భక్తి పాటలు మార్చడానికి అంగీకరించవు. కానీ భారతదేశంలో మనం అంగీకరించాం. అంత గొప్ప ఔన్నత్యం ఈ దేశానికి మాత్రమే ఉంది. ఇలాంటి దేశంలో జన్మించినందుకు మనందరం గర్వపడాలి. దేశ గొప్పదనాన్ని మరింత పెంచిన గాంధీ గారికి రుణపడి ఉండాలి. మచిలీపట్నంలో జరిగిన జనసేన ఆవిర్భావ సభలో జాతీయ గీతం వినిపించగానే దాదాపు 10 లక్షల మంది ఒకేసారి నిలబడి వందనం తెలిపారు. నిశబ్దంగా నిలబడి జాతీయ గీతాలాపనలో అంతమంది ఒకేసారి పాల్గొనడం నన్ను కదిలించింది. బందరు నేల గొప్పతనం అది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి బందరు నేల మీదే మళ్లీ గాంధీ జయంతి జరుపుకోవాలని కోరుకుంటున్నాను.

★ గాంధీజీ గొప్పతనం అర్థం చేసుకోండి

మహాత్ముడి గొప్పతనం, ఔన్నత్యం మనందరం తెలుసుకోవాలి. ఆయనకు ఎవరితో ఎన్ని అభిప్రాయభేదాలు ఉన్నా దేశ ప్రజల ప్రయోజనాల కోసం వారితో కచ్చితంగా కలుస్తారు. అందుకు ఉదాహరణే.. మేధావి అయిన అంబేద్కర్ గారితో గాంధీ గారికి కొన్ని అభిప్రాయభేదాలు ఉన్నా ఆయన సేవలు వినియోగించుకోవడం కోసం రాజ్యాంగ నిర్మాత స్థానానికి ప్రతిపాదించారు. గాంధీ గారి గొప్పతనాన్ని ఈతరం రాజకీయ నాయకులు అర్థం చేసుకోవాలి. అధికార పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే కేసులు పెట్టడం, వేధించడం సరైన పద్ధతి కాదు. రాజకీయాల్లో అభిప్రాయభేదాలు సర్వసాధారణం. లోతైన అవగాహనతో వాటిని అధిగమించాలి. అంతే తప్ప కేసులు పెట్టి వేధించడం సరికాదు.

★ సీఎం ఎంత సంపద తరలించారో అందరికీ తెలుసు

అవినీతి, దౌర్జన్యం, రౌడీయిజాలతో రాజకీయాలు నిండిపోయాయి. దేశంలో ఎంతోమంది నాయకులు ప్రజాధనాన్ని దోచుకొని విదేశాల్లో దాచుకున్నారు. మన ముఖ్యమంత్రి కూడా విదేశాలకు ఎంత సంపద తరలించారో మీకు తెలుసు. ఆ సంపద దేశానికి తిరిగి వస్తుందో? రాదో? తెలియదుగానీ నాయకుల దోపిడీని ఎక్కడోచోట నిలువరించాలి. అది మనం ఒక్కరమే చేయలేం. సమష్టిగా కలిస్తేనే మార్పులు తీసుకురాగలం. వైసీపీ నాయకుల మీద నాకు వ్యక్తిగత విభేదాలు లేవు. వారి పాలసీల మీద మాత్రమే విభేదించాను. వైసీపీ ప్రభుత్వం గ్రామ స్వరాజ్యాన్ని పూర్తిగా చంపేసింది. గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చినప్పుడు మాత్రమే మనం గాంధీగారికి నిజమైన నివాళులు అర్పించిన వాళ్లం అవుతాం. వచ్చే తరాలకు విలువలతో కూడిన రాజకీయాలు అందించాలి. బురద నుంచి కమలం ఎలా పుడుతుంటే కలుషితమైన ఈ రాజకీయాల నుంచి జనసేన అనే కమలం రావాలని కోరుకుంటున్నాను" అన్నారు.

★ మహాత్మునికి ఘనంగా నివాళులు

అంతకు ముందు శ్రీ పవన్ కళ్యాణ్ గారు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. మహాత్ముడి చిత్రపటానికి నమస్కరించి పుష్పాంజలి ఘటించారు. మాజీ ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కూడా కావడంతో ఆయన చిత్రపటానికి కూడా నమస్కరించి నివాళులు అర్పించారు. జిల్లా కార్యవర్గంతో కలసి వేదిక మీద ఆశీనులై జాతి నేతలను స్మరించుకున్నారు. సుమారు 30 నిమిషాల పాటు మౌనముద్రలో పుస్తకపఠనం గావించారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు శ్రీ బండ్రెడ్డి రామకృష్ణ , మచిలీపట్నం ఇంచార్జ్ శ్రీ బండి రామకృష్ణతోపాటు జిల్లాకు చెందిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

తెలంగాణ ఎన్నికల ప్రత్యేకం

మంగళవారం, 03 అక్టోబర్ 2023


## తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో 32 స్థానాల్లో పోటీ చేయనున్న జనసేన






శతఘ్ని న్యూస్: తెలంగాణ, హైదరాబాద్, జూబిలీహిల్స్ ప్రశాశన్ నగర్లో గల జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్ రెడ్డి, జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి నేమూరి శంకర్ గౌడ్, రాష్ట్ర నాయకులు తాళ్లూరి రామ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారం రాజలింగం, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ఉపాధ్యల్షులు మీడియా ముఖంగా మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ గడ్డపై పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందని, గత ఎన్నికల్లో 7 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేసిందని ఈసారి రానున్న ఎన్నికల్లో దాదాపు 32 అసెంబ్లీ స్థానాల్లో జనసేన పార్టీ పోటీ చేయనుందని మీడియా, రాష్ట్ర నాయకులు , జనసైనికులు, వీర మహిళల సమక్షంలో వెల్లడించడం జరిగింది. పార్టీ క్యాడర్ బలంగా ఉన్న 32 నియోజకవర్గాల్లో ఇప్పటికే కమిటీలు వేశాం, అక్కడ పార్టీ బలంగా పనిచేస్తుంది. మా అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు పోటీ చేయడానికి నిర్ణయించామని జి.హెచ్.ఎం.సి పరిధిలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో ప్రధానంగా జనసేన పార్టీ పోటీ చేయనుందని, తెలంగాణ రాష్ట్రంలో పొత్తుల అంశంపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు, భవిష్యత్తులో రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా పవన్ కళ్యాణ్ సూచనల మేరకు పార్టీ నిర్ణయం తీసుకుంటుందని, 32 నియోజకవర్గాల్లో పార్టీని ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నాం, పార్టీ బలంగా ఉన్న స్థానాల్లో మా అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ఇక్కడ కూడా చేయనున్నారని తెలిపారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీని పవన్ కళ్యాణ్ స్థాపించారని ఇందులో భాగంగా ఇప్పటికే నాయకత్వాన్ని తయారు చేశామని, దాదాపు 25 స్థానాల్లో పార్టీకి బలమైన ఓటు బ్యాంక్ ఉందని, గెలుపోటములు నిర్ణయించే స్థాయిలో మా ఓటింగ్ ఉందని గత ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నిక దానికి ఉదాహరణ అని అన్నారు. అదేవిధంగా తెలంగాణలో బలంగా పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన పార్టీ సానుభూతిపరులు, మెగా అభిమానులు పార్టీకి అండగా నిలబడ్డారని, గత 10 సంవత్సరాల్లో అనేక సమస్యలపై తెలంగాణలో జనసేన పార్టీ పోరాటం చేసింది. నల్లమల యురేనియం త్రవ్వకాలు, మహిళలపై దాడులు, డ్రగ్స్ సమస్య, ఆర్టీసి కార్మికుల సమస్య, బిసి, ఎస్టి వర్గాల సమస్యలు, విద్యార్థుల సమస్యలు ఇలా అనేక సమస్యలపై పోరాటం చేశామని గుర్తుచేసారు.

## గాంధీ మహాత్మునికి నివాళులర్పించిన నేమూరి శంకర్ గౌడ్



శతఘ్ని న్యూస్: తెలంగాణ, కేపీహెచ్బి: గాంధీ జయంతి సందర్భంగా సోమవారం కూకట్పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ -1లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి జనసేన పార్టీ కోఆర్డినేటర్లు కొల్లా శంకర్, వేముల మహేష్, వెంకటేశ్వరరావు, గడ్డం నాగరాజు కిషోర్, డివిజన్ ప్రెసిడెంట్లు కలిగినేడి ప్రసాద్, జన్నే సునీల్, సుంకర సత్య సాయి, జీవి కృష్ణారావు, పోతుల నరేష్, వీరు ప్రసాద్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## జూబిలీహిల్స్ జనసేన కార్యాలయంలో మహాత్మునికి ఘననివాళి

శతఘ్ని న్యూస్: తెలంగాణ, హైదరాబాద్, జూబిలీహిల్స్ ప్రశాశన్ నగర్లో గల జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ మరియు మాజీ ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్ కార్యాలయంలో వారికి ఘననివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్ రెడ్డి, జనసేన ఒఆర్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, లీగల్ సెల్ చైర్మన్ ప్రతాప్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారం రాజలింగం, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి, పర్యవేక్షణ సభ్యులు, జనసేన శ్రేణులు పాల్గొన్నారు.





## డాక్టర్.మాధవ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మునికి ఘననివాళి



శతఘ్ని న్యూస్: తెలంగాణ, శేరిలింగంపల్లి, సోమవారం గాంధీ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మదీనాగూడలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి జనసేన పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మాధవ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి జనసేన పార్టీ నాయకులు రమేష్, ప్రదీప్, పుష్ప, మద్దూరి నాగలక్ష్మి, శ్రవణ్, హనుమంత్ నాయక్, హరి నాయక్ మరియు ఇతర జనసైనికులు పాల్గొన్నారు.

## రామగుండం జనసేన ఆధ్వర్యంలో మహాత్ముడి జయంతి వేడుకలు



శతఘ్ని న్యూస్: తెలంగాణ, రామగుండం నియోజకవర్గం: భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని రామగుండం నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గోదావరిఖని చౌరస్తా లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి వారికి ఘనంగా నివాళులు అర్పించిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు రావుల సాయిక్రిష్ణ, వీరమహిళ కనిగంటి మంగ, ఉమ్మడి జిల్లా నాయకులు మంథని శ్రవణ్. అనంతరం నాయకులు రావుల సాయిక్రిష్ణ మాట్లాడుతూ.. సత్యం, అహింసా మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన గొప్ప మహనీయులు గాంధీ గారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మోతే రవికంత్, చిట్టి రాజశేఖర్, గొలి మహేందర్, అంతర్గం మండల నాయకులు తీగుట్ల నరేశ్, రామగుండం మండల నాయకులు వడ్డేపల్లి రాకేష్, మర్క అశ్రిత్ తదితరులు పాల్గొన్నారు.


## గాంధీ మహాత్మునికి ఘన నివాళులు




శతఘ్ని న్యూస్: తెలంగాణ, స్టేషన్ ఘనపూర్: గాంధీ జయంతి సందర్భంగా జనసేన పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి ఆదేశాలతో నియోజకవర్గ కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 03 అక్టోబర్ 2023


తెలంగాణ ఎన్నికల ప్రత్యేకం

## దిగ్విజయంగా ఎల్బినగర్ కి జనసేన భరోసా బహిరంగ సభ





శతఘ్ని న్యూస్: తెలంగాణ, ఎల్బినగర్: జనసేన పార్టీ ఎల్బినగర్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి సాయి శిరీష పొన్నూరు ఆధ్వర్యంలో ఎల్బీనగర్ కి జనసేన భరోసా భారీ బహిరంగ ఆదివారం కర్మన్ ఘాట్ లో నిర్వహించడం జరిగింది. వందలాదిగా ప్రజలు హాజరై తమ కష్టాలను జనసేన పార్టీకి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథులుగా తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి నేమురి శంకర్ గౌడ్ మరియు గ్రేటర్ హైదరబాద్ అధ్యక్షులు రాధారం రాజలింగం హాజరయ్యారు. శిరీష మాట్లాడుతూ నియోజకవర్గం ఎన్నో రోజుల నుండి భూ కబ్జాలకు, దోపిడీకి గురైందని, ఒక్క సారి జనసేన పార్టీకి అవకాశం ఇస్తే కబ్జాలకు గురైన భూములు అవసరమైన పేదవారికి ఇస్తామని జనసేన భరోసా ఇస్తుందని తెలియజేశారు. అలానే ప్రభుత్వ పథకాలకు అప్లై చేయడానికి ప్రజల వివిధ ఆఫీస్ లు వెళ్లకుండా ఒక సింగిల్ విండో ఛానల్ ఏర్పాటు చేసి అన్ని ప్రభుత్వ పథకాలు అక్కడే అప్లై చేస్కునే విధంగా జనసేన భరోసా ఇస్తోంది అన్నారు. జనసేన పార్టీ ఓటుకు డబ్బులు ఇవ్వదని కాకపోతే ఆకలి అన్న కడుపును మాత్రం నింపి పంపిస్తుంది అని అన్నారు. రాజలింగం మాట్లాడుతూ ఎల్బి నగర్ నియోజకవర్గ ప్రజల కోసం శిరీష ఎంతో కష్టపడుతున్నారని, ఆమెకి ఒక్కసారి అవకాశము ఇస్తే మీ తరుపున అసెంబ్లీలో బలమైన గొంతుక అవుతుందని అన్నారు. శంకర్ మాట్లాడుతూ శిరీష గారిని స్థానిక ఎమ్మెల్యే ఇబ్బంది పెట్టడానికి చూస్తున్నారని అన్నారు. సభ జరగకుండా బెదిరింపు కాల్స్ చేశారని చెప్పారు. ఆమెని ఎన్ని భయభ్రాంతులకు గురి చేసిన తగ్గే వ్యక్తి కాదని ఆమెకి ఏమైనా జరిగితే పవన్ కళ్యాణ్ వచ్చి రోడ్డు పైన కూర్చుంటారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ కమిటీ సభ్యులు దామోదర్ రెడ్డి, సురేష్ రెడ్డి, లిఖిత, రత్న పిల్లా, నియోజకవర్గ ఇంచార్జిలు మరియు కో ఆర్డినేటర్ లు లక్ష్మన్ గౌడ్, రామ కృష్ణ, మాధవ రెడ్డి, బండి నరేష్, వెంకట చారీ, శివ కార్తిక్, మరియు రాష్ట్ర నాయకులు అబిద్, సాయి కిరాన్ రెడ్డి, రాములు హాజరయ్యారు. అదేవిధంగా ఎల్బి నగర్ నియోజకవర్గ నాయకులు శ్యామ్, చైతన్య, గౌతమ్, అక్షయ్, శ్రీను, సురేందర్, బద్రి, బ్రహ్మాజీ, భాస్కర్, గోపాల కృష్ణ, రక్షిత్, గుడిసె గౌతమ్ మరియు డివిజన్ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

## గాంధీజీకి నివాళులర్పించిన తుమ్మల మోహన్ కుమార్



శతఘ్ని న్యూస్: తెలంగాణ, కేపీహెచ్బి: గాంధీ జయంతి సందర్భంగా కేపీహెబ్బి రోడ్ నెంబర్ 1లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జనసేన పార్టీ కూకట్పల్లి కో– ఆర్డినేటర్ తుమ్మల మోహన్ కుమార్. ఈ కార్యక్రమానికి వీరమహిళా కో– ఆర్డినేటర్ మహాలక్ష్మి, శిరీష, మెండా వెంకట్, గోపి మరియు కూకట్పల్లి జనసైనికులు పాల్గొన్నారు.

## నర్సంపేట జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు




శతఘ్ని న్యూస్: లెంగాణ, నర్సంపేట, భారత జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను నర్సంపేట పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ మేరుగు శివకోటి యాదవ్ ఆధ్వర్యంలో జనసేన కార్యవర్గ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శివకోటి యాదవ్ మాట్లాడుతూ కోట్లాదిమంది ప్రజలు కుల, మతాలకు అతీతంగా పూజించే వ్యక్తి గాంధీ అని అన్నారు. అహింసా మార్గంలో స్వతంత్ర సంగ్రామాన్ని నడిపించిన యోధుడు మహాత్మా గాంధీ అనుసరించిన మార్గం అన్ని తరాలకు ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు వంగ మధు, షేక్ హుస్సేన్, ఉడుగుల క్రాంతి, గంగుల రంజిత్, ప్రధాన కార్యదర్శులు ఓర్సు రాజేందర్, గాండ్ల అరుణ్, కార్యవర్గ సభ్యులు బొబ్బ పృథ్వీరాజ్, రొడ్డ శ్రీకాంత్, కొమ్ము రంజిత్, రాపోలు సురేష్, గద్దల కిరణ్, మిలాన్, లహరి, రణదీప్, సూర్య, రవి, భార్గవ్, నితిన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పటాన్ చెరు జనసేన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

శతఘ్ని న్యూస్:తెలంగాణ, పటాన్ చెరు నియోజకవర్గం: తెలంగాణ రాష్ట్ర నాయకుల సూచనలు మేరకు పటాన్ చెరు నియోజకవర్గంలోని జనసేన పార్టీ బలోపేతానికి మరియు ఇస్నాపూర్ పాదయాత్ర గురించి జనసేన పార్టీ పటాన్ చెరు ఇంచార్జ్ యడమ రాజేష్ ఆధ్వర్యంలో చర్చ జరిగింది. రాబోయే రోజుల్లో పటాన్ చెరు నియోజకవర్గంలో పార్టీని ప్రజల వద్దకు బలంగా తీసుకువెళ్లడం కోసం దిశా నిర్దేశం చేశారు.





జనసేన                JANASENA

Date: 02.10.2023

తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష నెరవేర్చడమే జనసేన లక్ష్యం

తెలంగాణ రాష్ట్రంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 32 స్థానాల్లో పోటీకి సిద్ధమైన జనసేన పార్టీ

32 నియోజకవర్గాల బాధ్యుల వివరాలు :

1. కూకట్ పల్లి
2. ఎల్బీనగర్
3. నాగర్ కర్నూలు
4. వైరా
5. ఖమ్మం
6. మునుగోడు
7. కుత్బుల్లాపూర్
8. శేర్లింగంపల్లి
9. పటాన్ చెరు
10. సనత్ నగర్
11. ఉప్పల్
12. కొత్తగూడెం
13. అశ్వారావుపేట
14. పాలకుర్తి
15. నర్సంపేట
16. స్టేషన్ ఘనపూర్
17. హుస్నాబాద్
18. రామగుండం
19. జగిత్యాల
20. నకిరేకల్
21. హుజూర్ నగర్
22. మంథని
23. కోదాడ
24. సత్తుపల్లి
25. వరంగల్ వెస్ట్
26. వరంగల్ ఈస్ట్
27. మల్కాజిగిరి
28. ఖానాపూర్
29. మేడ్చల్
30. పాలేరు
31. ఇల్లందు
32. మధిర

## జనసేన ముఖ్య కార్యకర్తల సమావేశం

శతఘ్ని న్యూస్: తెలంగాణ, మునుగోడు నియోజకవర్గం: మునుగోడులో ఆదివారం రానున్న ఎలక్షన్స్ లో చేబట్టబోయే కార్యక్రమాల గురించి ప్రతీ జనసైనికుడు నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రతీ సామాన్య జనసైనికుడి రక్షణకై చేపట్టిన క్రియాశీలక కిట్ల పంపిణీ చేయడం జరిగింది.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV
మంగళవారం, 03 అక్టోబర్ 2023




# నా సేన కోసం నా వంతు..!

## ఒక్కసారి ఆలోచించు సైనికా..!

అధినేత బలంగా ప్రజలలోకి వెళ్ళాలంటే పార్టీ ఆర్ధికంగా బలపడాలి. పార్టీని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు లక్ష మంది నెలకు రూపాయలు 100/- డొనేట్ చేస్తే కోటిరూపాయలు అవుతుంది. అధినేత చేస్తున్న మహాయజ్ఞానికి నీ సహకారం చాలా అవసరం.

జనసేన కోసం విరాళాల కార్యక్రమ విధానము మరియు ఉద్దేశ్యం:

1. ప్రస్తుతమున్న ఓటుకు నోటు సంస్కృతి నుంచి ప్రజలే స్వచ్ఛందంగా పార్టీ కోసం ముందుకొచ్చి నోటిచ్చి మరియు ఓటేసే ఒరవడికి నాందిగా...

2. ఈ కార్యక్రమంలో కలిసొచ్చే ప్రతీ జనసైనికుడు, వెచ్చించగలిగినంత మొత్తాన్ని ప్రతీ నెల పార్టీ అకౌంట్ కి

**To Donate: https://janasenaparty.org/donations**

Beneficiary Name: JanaSena Party
Beneficiary Account No:30061010011894
Beneficiary Address : Plot NO-12, Road NO-72, Prashashan Nagar , Jubilee Hills, Hyderabad, Telangana -500033.
Beneficiary Bank Name and Address: Canara Bank, Banjara Hills, Hyderabad
IFSC Code: CNRB0013006
Canara Bank SWIFT Code: SYNBINBB122

పంపించి, విరాళం రశీదు ఈ Facebook JANASENA donors group
Post your Donation Screenshot here:
https://m.facebook.com/groups/276587764898580/?ref=share
మరియు JANASENA donors WhatsApp communityలో మీ అసెంబ్లీ నియోజకవర్గ గ్రూప్‌లో కూడా షేర్ చేయండి. (WhatsApp communityలో చేరడానికి Facebook group admin కి ping చెయ్యండి)

3. ఈ విరాళాల వివరాలన్నిటిని క్రోఢీకరించి ప్రచురించడం జరుగుతుంది. దానివలన ఉపయోగమేమిటంటే,

* ₹100 లు ఇచ్చిన జనసైనికుడికి కూడా ఎంత పెద్దమొత్తంలో తను బాగస్వామో తెలుస్తుంది.
* అదేవిధంగా, నేనిచ్చే తక్కువమొత్తం పార్టీకి ఏ విధంగా ఉపయోగ పడుతుందిలే అని వదిలేయకుండా, మద్దతు కొనసాగించే విధంగా ప్రోత్సహించడం.
* జనసైనికులందరు కలిసికట్టుగా కృతనిశ్చయంతో పనిచేస్తే దాని ప్రభావమెంతనేది తెలియజేయడము.

శతఘ్ని న్యూస్ జనగళమే మా గళం

ప్రపంచ దేశాల NRI కలయిక JSP GLOBAL TEAM

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 03 అక్టోబర్ 2023

